మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



గురువారం THURSDAY 2.1.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 188 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

గురువారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 5-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: తదియ రాత్రి 1-09 వరకు. నక్షత్రం: శ్రవణం రాత్రి 11-10 వరకు. వర్జ్యం: రాత్రి 3-02 నుంచి తెల్లవారుజామున 4-35 వరకు. రాహుకాలం: పగలు 1-43 నుంచి పగలు 3-06 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-29 నుంచి ఉదయం 11-13 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-55 నుంచి పగలు 3-39 వరకు. అమృతకాలం: పగలు 1-01 నుంచి పగలు 2-35 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# డిక్లరేషన్ ఇస్తేనే రైతు భరోసా?

## కాంగ్రెస్ సర్కారు కొత్త మెలిక



- ప్రతి సీజన్‌లోనూ రైతుల నుంచి దరఖాస్తులు!
- ఏ పంట, ఎన్ని ఎకరాల్లో వేశారో వెల్లడించాలి
- తప్పుడు వివరాలిస్తే రైతుభరోసా తిరిగి వసూలు
- రైతులను బాధ్యులను చేసేలా సర్కారు ఎత్తుగడ
- దరఖాస్తు, దస్కత్ లేకుండా కేసీఆర్ రైతుబంధు
- 'మార్పు' పేరుతో ఇబ్బందులు సృష్టిస్తున్న కాంగ్రెస్

ఎలాంటి దరఖాస్తు, దస్కత్ లేకుండానే కేసీఆర్ హయాంలో రైతులకు రైతుబంధు కింద పంట పెట్టుబడి సాయం అందింది. రైతులు దరఖాస్తులు, దస్కత్‌ల పేరుతో ఆఫీసుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగొద్దని, వారిని ఇబ్బంది పెట్టొద్దన్న సంకల్పంతో నాడు కేసీఆర్ ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో రైతుబంధు జమచేసింది.

ఇలా ఆరేండ్లు పదకొండు విడతలుగా రైతుల నుంచి ఒక్క దరఖాస్తు కూడా తీసుకోకుండా, పైరవీలు, కమీషన్లకు తావు ఇవ్వకుండా రూ.73 వేల కోట్ల రైతుబంధు పెట్టుబడి సాయాన్ని అందించారు.

కానీ, 'మార్పు.. మార్పు' అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చాలని భావిస్తున్నది. ఇకపై రైతుభరోసా రావాలంటే రైతులు దరఖాస్తు చేయాల్సిందే. ఆఫీసుల చుట్టూ తిరగాల్సిందే.

హైదరాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు రైతుభరోసా అమలులో కఠిన నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలిసింది. ఇకపై రైతుభరోసా పథకం కోసం ప్రతి రైతు నుంచీ సెల్ఫ్ డిక్లరేషన్ (స్వీయ ధ్రువీకరణ) తీసుకోవాలని యోచిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ప్రతి సీజన్‌లో ఎన్ని ఎకరాల్లో, ఏయే పంటలు సాగు చేశారనే వివరాలను ఆయా రైతుల నుంచే తీసుకోవాలని భావిస్తున్నట్టు తెలిసింది. ప్రతి రైతు నుంచీ రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తు స్వీకరించే అంశంపై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తున్నది. ఈ ప్రతిపాదనకు కమిటీలోని మంత్రులంతా సుముఖత వ్యక్తంచేసినట్టు సమాచారం. ఈ నెల 4న జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది.

### దరఖాస్తు చేస్తేనే రైతుభరోసా?

పంట వేసిన భూములకు మాత్రమే రైతుభరోసా ఇస్తామని చెప్తున్న ప్రభుత్వం అందుకు దరఖాస్తు విధానాన్ని తెరపైకి తీసుకొచ్చే యోచనలో ఉన్నట్టు తెలిసింది. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ దరఖాస్తు చేసుకున్న రైతులకే రైతు భరోసా మంజూరు చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. దరఖాస్తు › 2వ పేజీలో



# అన్నంపెట్టే రైతుకే షరతులా?

- భరోసాకు కోత పెట్టేందుకు రేవంత్ కుట్ర
- సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తేనే రైతు భరోసానట!
- రైతుల్ని నేరస్తులుగా చూడటం దారుణం
- దళిత, గిరిజన, బీసీలకు భరోసా ఎగ్గొడ్తరా?
- పసుపు, చెరుకు, పత్తికి పెట్టుబడి ఒక్కసారేనా?
- వ్యవసాయ కూలీలకు 12 వేలు ఎగ్గొట్టే కుట్ర
- పదకొండు సార్లు రైతుబంధు ఇచ్చిన కేసీఆర్
- 858 కోట్ల ఈజీఎస్ ఫండ్స్ విడుదల చేయాలి
- 23% పెరిగిన క్రైమ్‌రేట్, ఎల్లోజోన్‌లో రాష్ట్రం
- పోలీసుల హెల్త్ కార్డులపై శ్వేతపత్రం ఇవ్వాలి
- సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

సంగారెడ్డి, జనవరి 1 (నమస్తే తెలంగాణ): రైతుబంధును విజయవంతంగా ఎగ్గొట్టిన రేవంత్‌రెడ్డి తాజాగా రైతుభరోసాకు కోతలుపెట్టేందుకు రాత్రింబవళ్లు కుస్తీలు పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రైతుభరోసా కోసం దరఖాస్తులు పెట్టుకోవాలని చెప్పడమంటే రైతులను అవమానించడమేనని, అందరికీ అన్నం పెట్టే రైతులకు షరతులు పెడ్తరా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి మూడుసార్లు రైతుబంధు ఎందుకు ఇవ్వరని › 7వ పేజీలో



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం తెలంగాణభవన్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నేతలు మధుసూదనాచారి, కేఆర్ సురేశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, మహమూద్‌అలీ తదితరులు

# ఆర్‌ఆర్‌ఆర్‌లో.. ₹12000 కోట్ల స్కాం

## దోచుకునేందుకు మంత్రి స్కెచ్: కేటీఆర్

- 1.38 లక్షల కోట్ల అప్పుల్లో ఢిల్లీకి కప్పంగా వెళ్తున్నదెంత? ఆర్‌ఆర్ ట్యాక్స్ ఎంత?
- బడా కాంట్రాక్టర్ల వద్ద కూడా వసూళ్లు
- ఖాజాగూడ చెరువు పరిధిలోని నాలుగు ఎకరాల భూమిపై కాంగ్రెస్ నేతల కన్ను
- అందుకే హడావుడిగా హైడ్రాతో దాడి
- సీఎంను ప్రజలు ఘోరంగా ఛీత్కరిస్తున్నరు
- ఫార్ములా ఈ-కార్ రేసు.. ఓ లొట్టపీసు కేసు
- ఎమ్మెల్యేల ఫిరాయింపులపై సుప్రీంకు వెళ్తాం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

"14.50 లక్షల కోట్ల అప్పుల్ని బ్యాంకులు రైటాఫ్ చేసినప్పుడు లేని సెల్ఫ్ డిక్లరేషన్ రైతులకు మాత్రం ఎందుకు? బ్యాంకులను ముంచేటోళ్లకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదుకానీ, అందరికీ అన్నం పెట్టే రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్నా?

-కేటీఆర్"

హైదరాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ): రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ప్రాజెక్టులో భారీ కుంభకోణం జరగబోతున్నదని, రూ.12 వేల కోట్లు దోచుకొనేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్కెచ్ వేశారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. 'మళ్లీ అధికారంలోకి వస్తమో రామో.. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలె అన్నట్టు కాంగ్రెస్ నేతలు అందినకాడికి దండుకోవాలనుకుంటున్నరు' అని కేటీఆర్ విమర్శించారు. ఖాజాగూడ చెరువు పరిధిలోని నాలుగు ఎకరాల భూమిపై కాంగ్రెస్ నేతల కన్ను పడిందని, అందుకే హడావుడిగా హైడ్రాతో పేదల ఇండ్లపై › 3వ పేజీలో

# స్టాలిన్ కటీఫ్.. రేవంత్ కార్పెట్

"వదిలించుకున్న తమిళనాడు అంటకాగుతున్న తెలంగాణ!"

అదానీ గ్రూప్ కంపెనీల అక్రమాలపై ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కాంగ్రెస్ నేతలు పార్లమెంట్ ఇంటా-బయటా రచ్చ చేస్తున్నారు. ఈ క్రమంలో కూటమిలో భాగమైన డీఎంకే ప్రభుత్వం సంకీర్ణ ధర్మానికి కట్టుబడి అదానీ గ్రూప్‌తో తెగదెంపులు చేసుకోవాలని నిర్ణయించింది. అదానీ కంపెనీతో గతంలో చేసుకొన్న విద్యుత్తు 'స్మార్ట్ మీటర్ల' డీల్‌ను పొత్తు ధర్మంలో భాగంగా తాజాగా రద్దు చేసుకొన్నది.

కానీ... కూటమిలో ప్రధాన పక్షమైన కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం అదానీకి సీఎం రేవంత్ రెడ్‌కార్పెట్ పరుస్తున్నారు. తీవ్ర విమర్శలు రావడంతో స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వందకోట్ల విరాళాన్ని వాపస్ చేసిన సీఎం.. ఒప్పందాల విషయంలో అదానీకే మద్దతుగా నిలుస్తున్నారు. అంబుజా సిమెంట్ ప్లాంట్, ఫార్మా కంపెనీ, పాతబస్తీ కరెంటు బిల్లులు సహా పలు ఒప్పందాల్లో రేవంత్ ప్రభుత్వం ఇంకా అంటకాగుతుండటం గమనార్హం.

## అదానీతో ఒప్పందాలపై రెండు ప్రభుత్వాల భిన్న వైఖరి



- కరెంట్ స్మార్ట్‌మీటర్ల డీల్ రద్దు చేసిన డీఎంకే ప్రభుత్వం
- సంకీర్ణ ధర్మానికి కట్టుబడి స్టాలిన్ సర్కార్ తెగదెంపులు
- మరోవైపు అదానీ గ్రూప్‌తో రేవంత్ సర్కార్ చెట్టపట్టాల్
- సిమెంట్ ప్లాంట్, ఫార్మా, కరెంటు బిల్లుల ఒప్పందాలు
- తొలుత స్కిల్ వర్సిటీకి 100 కోట్ల విరాళం స్వీకరణ
- విమర్శలు రావడంతో అయిష్టంగానే చందా వెనక్కి!

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ): ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీ విషయంలో కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ఎక్కడా పొంతన కుదరడం లేదు. అదానీ వ్యవహారంపై ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు నిత్యం కేంద్రంపై దాడి చేస్తుంటే, రాష్ట్రంలోని రేవంత్ ప్రభుత్వం మాత్రం అదానీతో చెట్టాపట్టాల్ వేసుకొని తిరుగుతున్నది. ఇక, ప్రతిపక్ష ఇండియా కూటమిలోని డీఎంకే పార్టీ మాత్రం సంకీర్ణ ధర్మానికి కట్టుబడి అదానీతో తెగదెంపులకు సిద్ధమైతే, కాంగ్రెస్ విధానాలను పాటించాల్సిన రేవంత్ ప్రభుత్వం మాత్రం అందుకు › 2వ పేజీలో

## డీజీపీ, సీపీకి ఎన్‌హెచ్‌ఆర్సీ

# నోటీసులు

- సంధ్య థియేటర్ ఘటనపై స్పందన
- 4 వారాల్లోగా నివేదిక ఇవ్వాలని డీజీపీకి ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ): తెలంగాణ డీజీపీ జితేందర్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్సీ) నోటీసులు జారీచేసింది. ఈ మేరకు సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను ఎన్‌హెచ్‌ఆర్సీ విచారణకు స్వీకరించింది. తొక్కిసలాటలో లాఠీచార్జికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. సీనియర్ ర్యాంక్ పోలీస్ అధికారితో విచారణ జరపాలని సూచించింది. నాలుగు వారాల్లో ఘటనపై పూర్తి నివేదిక పంపించాలని డీజీపీ జితేందర్‌ను ఎన్‌హెచ్‌ఆర్సీ ఆదేశించింది. న్యాయవాది రామారావు ఫిర్యాదు మేరకు ఎన్‌హెచ్‌ఆర్సీ ఈ విచా రణ చేపట్టింది. పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన లాఠీచార్జి వల్లే రేవతి చనిపోయిందని రామారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మరో కానిస్టేబుల్ బలవన్మరణం



కుటుంబ కలహాలతో ఉరేసుకొని జాతావత్ కిరణ్ ఆత్మహత్య › 7



# నార్త్‌సిటీకి మెట్రో రైలు

- మేడ్చల్ మెట్రో సాధన సమితి పోరాటంతో దిగొచ్చిన సర్కార్
- జేబీఎస్ నుంచి శామీర్‌పేటకు.. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు
- రెండు వైపులా 45 కి.మీ మెట్రోలైన్
- డీపీఆర్ తయారీకి ప్రభుత్వం ఆదేశం
- తీరనున్న ట్రాఫిక్ ఇబ్బందులు
- ఏడాదిగా సాగిన ప్రజాపోరాటం ఫలించింది: మర్రి రాజశేఖర్‌రెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 1 (నమస్తే తెలంగాణ): గత కొంతకాలంగా మేడ్చల్ మెట్రో సాధన సమితి సాగించిన పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చింది. నార్త్ హైదరాబాద్ ప్రాంతానికి మెట్రో రైలు నిర్మించాలంటూ ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు చేసిన డిమాండ్లను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో కీలకమైన డీపీఆర్ తయారు చేయాలంటూ హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఫేజ్-2 మెట్రో విస్తరణలో భాగంగా పార్ట్-బీలో జేబీఎస్ నుంచి శామీర్‌పేట (22 కిలోమీటర్లు), ప్యారడైజ్ నుంచి మేడ్చల్ (23 కి.మీ) వరకు రెండువైపులా కలిపి 45 కిలోమీటర్ల పొడవైన మెట్రో మార్గాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తొలుత నార్త్‌సిటీ ప్రాంతాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఫేజ్-2 డీపీఆర్‌ను కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింది. దీంతో తమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై మేడ్చల్ మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో నార్త్‌సిటీ ప్రాంతవాసులు పోరుబాటపట్టారు. దీంతో వారి డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఫేజ్-2 పార్ట్-బీగా ఈ రెండు మార్గాలను చేర్చాలంటూ తాజాగా సూచించింది. హైదరాబాద్ నగరంలో రెండో దశ › 2వ పేజీలో



మల్లోజుల వేణు భార్య

## లొంగుబాటు

తారక్క సహా 11 మంది మావోయిస్టులు సరెండర్

మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో లొంగుబాటు › 2






# 926 కోట్లు తాగేసింగ్రు!

- నాలుగురోజుల్లో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు
- 30వ తేదీన అధికంగా రూ.402 కోట్ల లిక్కర్ సేల్స్
- ఒక్క డిసెంబర్ నెలలోనే రూ.4,000 కోట్ల అమ్మకాలు



హైదరాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ): నూతన సంవత్సరారంభం సందర్భంగా రాష్ట్రంలో జరిగిన మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి కిక్కెక్కించాయి. వందల కోట్లల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. డిసెంబర్ నెలాఖరున 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల్లోనే ప్రజలు ఏకంగా రూ.926 కోట్ల విలువైన మద్యం తాగేశారు. ఈ మేరకు డిసెంబర్ నెల మద్యం అమ్మకాల వివరాలను బుధవారం తెలంగాణ ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ వివరాల ప్రకారం ఒక్క డిసెంబర్ నెలలోనే సుమారు రూ.4 వేల కోట్ల విలువైన మద్యం అమ్ముడు పోయిందని తేలింది. ఈ నెల చివరి రోజుల్లో 31న రూ.282 కోట్లు, 30న రూ.402 కోట్లు, › 2వ పేజీలో



రాము ఒంటిపై కనిపిస్తున్న గాయాలు

# దళిత యువకుడిపై పోలీసు దాష్టీకం

- ఠాణాలోనే ఉంచి రాత్రంతా లాఠీ దెబ్బలు
- ఒళ్లు కమిలిపోయేలా కొట్టారన్న బాధితుడు
- తన ఇంటి అరుగుపై మందు తాగినందుకే..

నూతనకల్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సూర్యాపేట జిల్లాలో ఓ దళిత యువకుడిపై పోలీసులు ప్రతాపం చూపారు. ఒళ్లు కమిలేలా లాఠీలతో కొట్టారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. నూతనకల్ మండల కేంద్రానికి చెందిన కాటూరి రాము డిసెంబర్ 31 రాత్రి స్నేహితులతో కలిసి తన ఇంటి ముందున్న అరుగుపై కూర్చుని మందు › 2వ పేజీలో

# గురుకులాల పర్యవేక్షణ అదనపు కలెక్టర్లకు

- రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల బాధ్యత కూడా
- బాలికల వసతి గృహాల్లో మహిళా ఏఐఎస్‌ల రాత్రి బస
- గురుకుల సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం



హైదరాబాద్, జనవరి 1(నమస్తే తెలంగాణ): రెసిడెన్షియల్ స్కూళ్లు, గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఏడాది కాలంగా వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగు చూస్తుండటం, విద్యార్థులు మరణిస్తుండటంతో ప్రభుత్వం మేల్కొన్నది. ఆయా స్కూళ్లలో వసతులను పర్యవేక్షించే బాధ్యతను అదనపు కలెక్టర్లకు(స్థానిక సంస్థలు) అప్పగించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లు, గురుకులాలు, కేజీబీవీలు, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యాబోధన, వసతులు, నిర్వహణ తీరును పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్లను ఆదేశించింది. భోజన నాణ్యత, తరగతి గదులు, హాస్టళ్లలో వసతులు నిబంధనల మేరకు ఉన్నాయా? లేదా? పర్యవేక్షించాల్సి ఉంటుంది. ప్రతి నెల వాటి పనితీరుపై ప్రగతి › 2వ పేజీలో